# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 6 ఏప్రిల్ 2025 | ■ 8 పేజీలు


ఎస్సీ వర్గీకరణపై చారిత్రాత్మకమైన

## నిర్ణయాన్ని ప్రజా ప్రభుత్వం తీసుకుంది

8



మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

## సీతారాముల కళ్యాణం

# చూతము రారండి





శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే, సహస్ర నామతత్తుల్యం రామనామ వరాననే.. జగదభిరాముడు శ్రీరాముడు.. లోక రక్షకుడు.. అయిన శ్రీ రాముల వారి శ్రీరామ నవమి వేడుకలు జరుపుకోవటానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా భక్తులు, ఆలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాభయ్యాయి. రామయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని నవమి వేడుకలు అట్టహాసంగా జరిపేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. మామిడి తోరణాలు, కొబ్బరి ఆకులతో చలువ పందిళ్లు సిద్ధం చేశారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లోని ఆయా కాలనీలలో నెలకొని వున్న శ్రీరాముని ఆలయాలను అలంకరించి వేడుకలకు సిద్ధం చేశారు. దీంతో ఊరు, వాడ నగరంలోని ఆయా కాలనీలు పల్లె వాతావరణంతో కళ కళలాడుతున్నాయి.

- నేడు శ్రీరామనవమి
- అంగరంగ వైభవంగా జరగనున్న సీతారాముల కళ్యాణం..
- సీతారాముల కల్యాణం చూసి తరించిన వారి జన్మ సార్థకం
- ధర్మ బద్ధ జీవనానికి నిలువెత్తు నిర్వచనం శ్రీరాముడు
- రాములోరి కల్యాణానికి ముస్తాబైన ఆలయాలు..
- మామిడి తోరణాలు, కొబ్బరి ఆకులతో చలువ పందిళ్లు
- పట్టణాల్లోని కాలనీలలో పల్లె వాతారణం
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరగనున్న శ్రీరామనవమి వేడుకలు..
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆయా ఆలయ కమిటీ సభ్యులు

మహనీయులు ఇచ్చిన స్ఫూర్తితో..

## రాజ్యాంగ రక్షణకు పోరాడుదాం

- రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సి బాధ్యత అందరిపై ఉంది..
- ఖానాపూర్,కడెం మండలాల్లో జైబాపు...జైభీం...
- జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టిన ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

8



రాజ్యాంగాన్ని ఖూనీ చేయడానికి బిజెపి, ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోందని, రాజ్యాంగంను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం ఖానాపూర్ మండలంలోని సత్తెనపల్లి,అడవి సారంగాపూర్, తర్లపాడు, పాత తర్లపాడు అదే విధంగా కడెం మండలంలోని ఉడుంపూర్, కల్లెడ, నవాబ్‌పేట, పాండ్వాపూర్, గ్రామంలో జైబాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఇద్దరి ప్రాణం తీసిన

# ఈత సరదా

- నీటి కుంటలో మునిగి ఇద్దరు బాలుర దుర్మరణం
- మావల మండలంలోని నీటి కుంటలో గల్లంతు ..
- స్నానానికి దిగిన ముగ్గరిలో సంజీవ్(12) రాహుల్ (11) గల్లంతు కాగా మరొకరి కాపాడిన స్థానికులు
- కంటతడి పెట్టించిన తల్లిదండ్రుల రోదనలు

వివరాలు 2 లో



రేషన్ బియ్యంతో భోజనం చేసిన

## కలెక్టర్ వెంకటేష్ దోత్రే





## ప్రతీ పోలీసుకు క్రమశిక్షణ తప్పనిసరి

ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

పోలీసులు క్రమశిక్షణతో మెలగాలని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన పరేడ్ జిల్లా ఎస్పీ పాల్గొని సిబ్బందికి పలు సూచ నలు చేశారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడారు. పరేడ్ మానసికోల్లాసం, ఆరోగ్యం మెరుగు పడుతుందని తెలిపారు. పోలీసు సిబ్బంది మధ్య ఒకరి పట్ల ఒకరికి గౌర వం, సత్సంబంధాలు మెరుగుపడతాయని తెలిపారు. సిబ్బందికి ఎలాంటి సమస్యలున్న అధికా రుల దృష్టికి తీసుకురావాలని, పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరికి పోలీస్ స్టేషన్ల వారిగా వారాం తపు సెలవును అమలు చేయాలని సూచించారు. క్రమశిక్షణ తప్పిన ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



బడుగుల ఆశాజ్యోతి

# బాబు జగ్జీవన్ రామ్

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా జగ్జీవన్ రామ్‌కు ఘననివాళి..
- యువతకు మార్గదర్శకం ■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- సామాజిక న్యాయం కోసం శ్రమించిన మహనీయుడు
- నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ ■ జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శనీయం
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ■ అందరికీ స్ఫూర్తి ఆయన
- కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

'జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శనివారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రం ఎస్టీ భవన్‌లో అధికారికంగా నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఎమ్మెల్యే పాయల శంకర్, అదనపు కలెక్టర్ శ్యామల దేవి పాల్గొన్నారు. నిర్మల్ కలెక్టరేట్‌లో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. అధికారులు, నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు.



### బహుజన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

# జీవితం అందరికీ ఆదర్శనీయం

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)** బహుజన వర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలకు మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పోటు రవీందర్ రెడ్డి, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈ. డి. దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి కుల సంఘాల నాయకులతో కలిసి హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, దళితుల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేసిన మహనీయుడు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందే భారత మంత్రివర్గంలో కార్మిక శాఖ మంత్రిగా పని చేశారని, స్వాతంత్రం అనంతరం కేంద్ర మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా, భారత ఉప ప్రధానిగా వివిధ ఉన్నత పదవులలో దేశ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. వినూత్న సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ దళిత, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశిష్ట కృషి చేశారని తెలిపారు. ప్రజా సంక్షేమంలో ఆదర్శాలను ఆచరణలో చూపి స్ఫూర్తిగా నిలిచిన మహనీయుల చరిత్ర భావితరాలకు అందించాలని, వారి ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# నీటి కుంటలో మునిగి ఇద్దరు బాలుర దుర్మరణం

**ఆదిలాబాద్, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)** వేసవి కాలం వచ్చిందంటే చాలు చిన్నారులు, యువకులు తమ గ్రామాల్లోని చెరువులు, కుంటలు, వాగులో ఈతకు వెళ్లి సరదాగా గడుపుతుంటారు. ఈ సరదా ఆటనే ఇద్దరి బాలుర ప్రాణాలు తీసిన విషాద ఘటన ఆదిలాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. మావల మండల కేంద్రం లోని నీటి కుంటలో ప్రమాదవశాత్తు పడి గల్లంతైన ఇద్దరు బాలుర మృతదేహాలు లభ్యమైయ్యాయి. శనివారం నీటి కుంటలో స్నానానికి వెళ్లిన ముగ్గురు బాలురు లో సంజీవ్(12) రాహుల్ (11) ఇద్దరు నీటి కుంటలో దిగగా స్నానం చూస్తుండగా ప్రమాదవశాత్తు నీటి కుంటలో గల్లంతయ్యారు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకున్న మావల ఎస్ఐ విష్ణువర్ధన్ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టి, ఇదరు బాలుర మృతదేహాలను వెలికి తీశారు. బాలుర మృతితో వారి కుటుంబంలో విషాదం నెలకొంది. ఘటన విషయం తెలుసుకున్న డీఎస్పీ జీవన్ రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి ప్రమాదంపై ఆరా తీశారు.



# శోభాయాత్రను దిగ్విజయం చేయండి

### హిందూ వాహిని నాయకుల పిలుపు

**ముథోల్, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)** రామనవమి సందర్భంగా ఆదివారం జరిగే రామనవమి శోభాయాత్రకి చిన్న నుంచి పెద్ద వరకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని హిందూ వాహిని మహిషా నాయకులు చింతపండు మహేష్ అన్నారు. భైంసా పట్టణంలోని నరసింహ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హిందూ వాహిని నాయకులు హాజరై మాట్లాడారు. భైంసాలో పండుగలు జరుపుకోవాలంటే పోలీసుల అనుమతి ఇవ్వకపోవడంతో కోర్టు నుంచి ఆర్డర్ తీసుకుని జరుపుకునే దౌర్భాగ్య పరిస్థితిలు ఏర్పడ్డాయని వాపోయారు. ప్రశాంత వాతావరణంలో ప్రతి పండుగను జరుపుకుంటున్న పోలీసులు డీజే వంటి వాటిపై ఆంక్షలు విధించడం సబబు కాదని అన్నారు. ఈ శోభాయాత్ర ఆదివారం ఉదయం 10 గంటలకు పురాణా బజార్ గోశాల



నుంచి ప్రారంభమై.. శాస్త్రినగర్ రామ్ లీలా మైదానం వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీ గోడెం నగేష్, ఎమ్మెల్యే రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యేలు విఠల్ రెడ్డి, నారాయణ రావు పటేల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రావు పటేల్ పార్టీలకతీతంగా పలువురు నాయకులు పాల్గొంటారని అన్నారు. ఈ సమావేశంలో హిందూ వాహిని నాయకులు రంజిత్, పృథ్వి తదితరులు ఉన్నారు.

# రేషన్ షాప్ వద్ద బీజేపీ, కాంగ్రెస్ నాయకుల వాగ్వాదం

**చెన్నూర్, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)** చెన్నూరు మండలంలోని కిష్టంపేట గ్రామంలో రేషన్ షాప్ వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం సందర్భంగా భాజపా కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య వార్ జరిగింది. కేంద్రం నిధులతోనే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందని అందుకు ప్రతి రేషన్ షాప్ వద్ద నరేంద్ర మోడీ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో రేషన్ షాప్ వద్ద నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రేషన్ షాపు వద్దకు చేరుకొని నరేంద్ర



మోడీ ఫ్లెక్సీలు కింద పడవేయడంతో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు.



### బాబు జగ్జీవన్ రామ్‌ను

# ఆదర్శంగా తీసుకోవాలి

### జయంతి వేడుకల్లో పలువురు వక్తల పిలుపు

**ఆదిలాబాద్, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)** నేటితరం విద్యార్థులు బాబు జగ్జీవన్ రామ్ ను స్ఫూర్తిగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని వక్తలు పిలుపునిచ్చారు. శనివారం దేశ తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి, చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,, ఎస్పీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దేశానికి, దళిత వర్గానికి చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య సమర యోధుడు, రాజకీయ నాయకుడుగా ఆయ న ఎన్నో పోరాటంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.



# జగ్జీవన్ రామ్ జీవితం మార్గదర్శకంగా నిలవాలి

**నిర్మల్, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)** సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలలో అధికారులు, నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని జిల్లా స్థాయిలో అధికారికంగా నిర్వహిస్తూ, మహనీయుడి సేవలను స్మరించుకోవడం మనందరికీ గర్వకారణం అని తెలిపారు. స్వాతంత్ర్య భారతదేశానికి ఒక దీపస్తంభంలా నిలిచారని, సామాజిక సమానత్వానికి, దళితుల హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం చారిత్రాత్మకమైనదని తెలిపారు. భారత ఉప ప్రధాన మంత్రి గా, కార్మిక, వ్యవసాయ, రక్షణ శాఖ మంత్రిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. అత్యంత కఠిన పరిస్థితుల్లో, నిరంకుశ భేదాభిప్రాయాలను ఎదుర్కొంటూ, విద్య, విజ్ఞానం, విలువలతో ఆయన ఎదిగిన విధానం నేటి యువతకు ఒక ప్రేరణగా నిలుస్తుందన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు చేసిన కృషి సమాజానికి దిశానిర్దేశకంగా నిలిచాయని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన నేతగా బాబు జగ్జీవన్ రామ్ భారత



చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. నేటి యువత జగ్జీవన్ రామ్ జీవితం నుండి ప్రేరణ పొందాలని, ఆయన ఆదర్శాలను అనుసరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, శ్రీనివాస్, అంబాజీ, శంకర్, సిబ్బంది, దళిత సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 7న చలో హైదరాబాద్

**ముథోల్, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)** తమ సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ ఉద్యోగుల జేఏసీ పిలుపుమేరకు ఈనెల 7న హైదరాబాదుకు తరలిరావాలని టీఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు వీఆర్ రెడ్డి శనివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను డిమాండ్లను ప్రస్తావించారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎలక్ట్రిక్ బస్సులు కొని ఆర్టీసీకి ఇవ్వాలి. యూనియన్లపై విధించిన ఆంక్షలు ఎత్తివేయాలన్నారు.



## కల్యాణానికి ముస్తాబు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**

శ్రీ సీతరాముల కళ్యాణ మహోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆదివారం ఉదయం 11.59 గంటలకు పునర్వసు నక్షత్ర యుక్త అభిజిత్ లగ్నసుముహూర్తం నా జరుగనున్న కల్యాణ వేడుకకు వేలాదిగా భక్తులు జిల్లా కేంద్రంలోని జనకాపూర్ గ్రామంలో గల కోదండ రామాలయానికి తరలిరానున్నారు. గత మూడు రోజులుగా ఆలయం వద్ద నిర్వాహకులు కళ్యాణ వేడుకకు సంబంధించిన పనులను ముమ్మరంగా చేపడుతున్నారు. శనివారం ఆలయం వద్ద పందిర్లు వేసి పాలకొరక కార్యక్రమం చేపట్టారు. కోదండ రామాలయంలోని శ్రీ సీతారామ, లక్ష్మణ, హనుమాన్ సమేతంగా ఉన్న గర్భగుడితోపాటు శివాలయం సాయి మందిరాన్ని పూలతో అత్యంత వైభవంగా అలంకరించారు. దీంతోపాటు ఆలయం ఆవరణలోని కళ్యాణ మండపాన్ని అంగరంగ వైభవంగా తీర్చిదిద్దారు. ఆదివారం ఉదయం 4 గంటలకు స్వామివారి సుప్రభాత సేవతో కార్యక్రమాలను మొదలు పెట్టడం జరుగుతుందని ఆలయ అర్చకుడు వినాయక శర్మ తెలిపారు.

**బీసీ ఫెడరేషన్లకు నిధులు విడుదల చేయాలని**

## తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి

**మంచిర్యాల, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వము బీసీ ఫెడరేషన్లకు నిధుల విడుదల చేయాలని కోరుతూ శనివారం మంచిర్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల తెలంగాణ తల్లి విగ్రహానికి జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కులవృత్తులు చేసుకొని జీవించే వారిని ఆదుకునేందుకు నిధులు విడుదల చేయాలని కోరారు. ప్రత్యేక రాష్ట్రం సిద్ధిస్తే కులవృత్తులకు న్యాయం జరుగుతుందని, రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన బీసీ కులాలకు అన్యాయమే ఎదురవుతుందన్నారు. 1984లో అప్పటి ప్రభుత్వం కులవృత్తులకు ఆర్థికంగా అభివృద్ధిలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఫెడరేషన్ లను ఏర్పాటు చేసిందని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు అన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఫెడరేషన్ లకు నిధులు విడుదల చేసిన పాపాన పోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరంనర అవుతున్నా ఫెడరేషన్ల నిధుల విడుదలపై ఎలాంటి ఊసెత్తకపోవడం బాధాకరమన్నారు.

**ఒక్కో ఫెడరేషన్‌కు రూ.5 వేల కోట్లు కేటాయించాలి**

కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కులాల ఆర్థిక అభివృద్ధికై ఒక్కొక్క ఫెడరేషన్ కి రూ. 5 వేల కోట్ల బడ్జెట్ విడుదల చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన బీసీ కార్పొరేషన్లకు రూ. 2 వేల కోట్ల చొప్పున బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు లచ్చన్న, రాష్ట్ర కార్యదర్శి రమేష్, జిల్లా కార్యదర్శి శాఖపూర్ భీం సేన్, నాయకులు బండ సతీష్, బర్ల రమేష్, ఆరెంధుల రాజేశం తదితరులు పాల్గొన్నారు.



# జగ్జీవన్ రాం దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం

### పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**

భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం 118వ జయంతి వేడుకలు రామగుండము పోలీస్ కమీషనరేటులో ఘనంగా జరిగాయి. రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా బాబూ జగ్జీవన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపి గారు మాట్లాడుతూ .... భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ... స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని, గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని, అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని అన్నారు. జగ్జీవన్రాం జీవిత పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని తెలిపారు. దేశ రక్షణ మంత్రిగా బాబూ జగ్జీవన్ రాం వేసిన బాటలు దేశాన్ని సురక్షితంగా ఉంచాయని అన్నారు. మనం అందరం కలిసి పని చేసి సమాజం ,రాష్ట్రం అబివృద్ది ఉంటుందని మహనీయుల ఆశయాలను మనమందరం ముందుకు తీసుకపోవాలని, ముఖ్యంగా యూనిఫాం సర్వీస్ల తరపున ప్రత్యేక ధన్యవాదాలు ఎందుకంటే బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేకమైన గౌరవం ఇవ్వడం జరిగినది అందరిని యుద్ధంలో భారత రక్షణ కోసం భాగస్వాములను చేశారు. ముఖ్యంగా ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు.



ఈ కార్యక్రమం లో స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఇన్స్పెక్టర్ లు సతీష్, ప్రేం, శ్రీనివాస్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం పాల్గొన్నారు.

### అక్రమ కట్టడం కూల్చివేసిన

## రెవెన్యూ అధికారులు



**బెల్లంపల్లి, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి మండలంలోని భూదాకలన్ గ్రామపంచాయతీ శివారులో గల 170 సర్వే నెంబర్ లో నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని శనివారం రెవెన్యూ అధికారుల ఆదేశాలతో సిబ్బంది కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాలు కొనసాగిస్తే వాటిని తొలగిస్తామని తహసిల్దార్ జోష్ణ తెలిపారు. బెల్లంపల్లి మండలంలో కొనసాగుతున్న అక్రమ కట్టడాలపై దృష్టి పెడుతున్నట్లు ఆమె చెప్పారు.

# ప్రతీ పోలీసుకు క్రమశిక్షణ తప్పనిసరి



### ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**

పోలీస్ ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ ఎంతో అవసరం అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో పరేడ్ నిర్వహిస్తారని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన పరేడ్‌లో జిల్లా ఎస్పీ పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. మొదటగా రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి, జిల్లా ఎస్పీ గౌరవ వందనాన్ని సమర్పించి, పరేడ్ ను ప్రారంభించారు. 9 ప్లాటోన్ లతో కూడిన పరేడ్ విడతలవారీగా జిల్లా ఎస్పీకి గౌరవ వందనాన్ని సమర్పించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పరేడ్ వల్ల మానసిక ఉల్లాసం, ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలియజేశారు. పోలీసు సిబ్బంది మధ్య ఒకరి పట్ల ఒకరికి గౌరవం, సత్సంబంధాలు మెరుగుపడతాయని తెలియ జేశారు. వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి పోలీసు క్రమశిక్షణ అనేది మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరికి పోలీసు క్రమశిక్షణ అనేది ముఖ్యమైనదని అన్నారు. సిబ్బందికి ఎలాంటి సమస్యలున్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని, దానిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరికి పోలీస్ స్టేషన్ల వారిగా వారాంతపు సెలవును అమలు చేయాలని సూచించారు. సిబ్బంది అనవసరంగా విధులకు గైర్హాజరు కాకుండా ఉండాలని తెలిపారు. క్రమశిక్షణ తప్పిన ఉద్యోగుల పై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, సీహెచ్ నాగేందర్, ఇన్స్పెక్టర్లు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన యూత్ ఫర్ సొసైటీ

**మందమర్రి, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని మూడవ జోన్ రామాలయం సమీపంలో నివాసముండే నిరుపేద కుటుంబానికి యూత్ ఫర్ సొసైటీ సభ్యులు అండగా నిలిచి ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబ సభ్యులను కలిసి శనివారం 5 వేల రూపాయలు అందచేశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడారు. నిరుపేద కుటుంబానికి చెందిన పాలితపు కుమారస్వామి-భవాని దంపతులకు ఇద్దరు కుమారులున్నారు. పెద్ద కుమారుడు అఖిలేష్ గత రెండు నెలల క్రితం శ్రీరాంపూర్ లో గల కళాశాల కు వెళ్తుండగా ఎదురుగా వేగంగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. ఈ ప్రమాదంలో బాధితుడి వెన్నుపూస, డిస్క్ మెదడు, నరాలు తీవ్ర గాయాలయ్యాయన్నారు. అసలే పేదరికం ఆపై ఇల్లు గడవడం కష్టమవుతున్న పరిస్థితుల్లో కొడుకు తీవ్ర గాయాల పాలవడం కుటుంబానికి ఆర్థికంగా కష్టంగా మారిందని, స్థానికుల ద్వార సమాచారం తెలుసుకొని బాధిత కుటుంబానికి తమ వంతుగా సహాయం



అందించామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సొసైటీ సభ్యులు మంద తిరుమల్ రెడ్డి, రాయబారపు కిరణ్, బియ్యపు రవి కిరణ్, సొత్కు ఉదయ్, మంద మహేందర్, చోటు, ఒజ్జ గణేష్, రాజేష్, కళ్యాణ్, చింటూ, సుజిత్, సాత్విక్, మహేష్ లు పాల్గొన్నారు.




## గనులపై వైద్య సౌకర్యం కల్పించాలి

**మంచిర్యాల, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**

వేసవి దృష్ట్యా బొగ్గు గనులపై ఆంబులెన్స్ సౌకర్యంతో పాటు మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ (బీఎంఎస్) జిల్లా అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. శనివారం ఆర్కే న్యూటెక్ గని మీద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా కార్మికుల ఆరోగ్యరీత్యా ప్రతి గని, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులు, డిపార్ట్ మెంట్‌లలో అంబులెన్స్‌లు, పారామెడికల్ సిబ్బంది సౌకర్యం కల్పించాలన్నారు. భూగర్భ గనులలో పనిచేస్తున్న సింగరేణి కార్మికుల ఆరోగ్య విషయంలో, గనులలో, ఓపెన్ కాస్ట్ లలో అనేక విషవాయువులు ఉంటాయని, సింగరేణి కార్మికులకు ఆరోగ్య విషయంలో పెద్ద ఎత్తున కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని చెప్తున్న సింగరేణి యాజమాన్యం నియమ నిబంధనలు పాటించి సౌకర్యాలు కల్పించే బాధ్యత తీసుకోవాలని, కార్మికుల ప్రాణాలను రక్షించడానికి యుద్ధ ప్రతిపాదికన చర్యలు తీసుకోవాలన్నారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని మండుతున్న ఎండల తీవ్రతను తట్టుకోవడానికి మెడికల్ నిబంధనలను పాటించాలని బీఎంఎస్ జిల్లా అధ్యక్షులు సత్తయ్య కోరారు. గనుల మీద నాణ్యమైన మజ్జిగ ప్యాకెట్లు, ఓ ఆర్ ఆర్ ప్యాకెట్లు, కాలుష్య నివారణకు మాస్కులు, హ్యాండ్ గ్లౌజులు, ఎండ తీవ్రతను తగ్గించడానికి షెల్టర్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో సరైన వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడంతో కార్మికుల ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## అయ్యప్ప ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో శనివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెల్లంపల్లి నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అయ్యప్పకు అభిషేకం పూజలు చేశారు. బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కారుకూరి రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.





## కోర్టుల నందు శిక్షలు పడేవిధంగా
# ప్రతి ఒక్కరు పని చేయాలి

**ఎస్పీ అఖిల్ మహాజన్ - నిందితులకు శిక్షలు విధించబడినప్పుడు సమాజం మంచికై మార్పు సంభవిస్తుంది**

**ప్రతి ఒక్కరూ కోర్టు నందు పెండింగ్‌లో ఉన్న నేరస్థుల సమన్స్‌ను వారికి అందజేయాలి**

**ఉత్తమ ప్రతిభ కనబరిచిన కోర్టు డ్యూటీ అధికారులకు రివార్డులు - అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ**

**ఆదిలాబాద్, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**
కోర్టుల నందు నేరస్తులకు సరైన సమయంలో సరైన శిక్ష పడే విధంగా ప్రతి ఒక్క కోర్టు డ్యూటీ అధికారి పని చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. శనివారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో జిల్లా వ్యాప్తంగా గల కోర్టు డ్యూటీ అధికారులు మరియు లైసెన్ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎఫ్ ఐ ఆర్ నమోదు అయిన సందర్భం నుండి కేసు పూర్తి అయ్యేవరకు ప్రతి ఒక్క అంశాన్ని కోర్టు డ్యూటీ అధికారులు పరిశీలించాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. అదేవిధంగా దీర్ఘకాలికంగా కోర్టుల నందు పెండింగ్లో ఉన్న నేరస్థుల సమస్యను అన్నింటిని తీసుకొని వారికి అందజేయాలని తెలిపారు, ఎవరైనా నేరస్తులు కావాలని కోర్టులను గైర్హాజరైతే వారిపై బేలబుల్ వారెంట్లను మంజూరు చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. కోర్టులను పెండింగ్లో ఉన్న అన్ని ఎంబిడబ్ల్యు వారెంట్లను తీసుకొని వాటిని ఎగ్జిక్యూట్ చేయాలని తెలియజేశారు. ప్రతి ఒక్క గ్రీవ్ కేసు నందు సమర్పించేటటువంటి షూరిటీలను పరిశీలించాలని, వారికి ఫోన్ చేసి తెలియజేయాలని తెలిపారు. ఎలాంటి ఫేక్ షూరిటీలను సమర్పించకుండా చూడాలన్నారు. కోర్టులలో ఉన్న ప్రతి ఒక్క కేసు లో నిందితులకు శిక్షలు పడినప్పుడు సమాజం మంచి వైపు మార్పు సంభవిస్తుందని తెలియజేశారు దానికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్క కోర్టు డ్యూటీ అధికారి ఒక చక్కటి క్యాలెండర్ డైరీ ని ఏర్పాటు చేసుకొని అందులో వివరాలను పొందుపరచుకోవాలని సూచించారు. ఎలాంటి ఫైల్ అయినా పోలీస్ స్టేషన్ నుండి స్వీకరించినప్పుడు సంబంధిత పోలీసు అధికారి ద్వారా ధ్రువీకరణ పత్రాన్ని ఇరువైపులా తీసుకునే విధంగా చూసుకోవాలన్నారు. న్యాయవాదులతో వ్యక్తిగతంగా ఎలాంటి సంబంధాలు ఉండకుండా చూసుకోవాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన కోర్టు డ్యూటీ అధికారులకు సరైన నగదు బహుమతి ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. కోర్టు ప్రాపర్టీలను సక్రమంగా భద్రపరచాలని ఎలాంటి వస్తువునైనా పడగొట్టిన యెడల దాని ప్రభావాన్ని స్వీకరించాలని సూచించారు. కోర్టులలో సాక్షుల వాంగ్మూలం నమోదు సందర్భంలో సరైన విధంగా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సిహెచ్ నాగేందర్, సిఐ పండే రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి, ఎస్సై బాకీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు గోపి, విజయ్,కోర్టు లైసెన్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్సీ నివాసంలో
# హనుమాన్ సంకీర్తన

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని కాపువాడలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ నివాసంలో శనివారం శ్రీ హనుమాన్ పూజా కార్యక్రమం చేపట్టారు. ఈ సంద ర్భంగా హనుమాన్ శత అష్టోత్తర నామావళి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. హనుమాన్ భక్తులకు భిక్ష కార్యక్రమం చేపట్టారు. భక్తి సంకీర్తనలతో స్వామివారిని కొలిచారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. మన సాంప్రదాయాలను కాపాడుకోవడం తోపాటు భావిత రాలకు సంస్కృతిని అందించాలన్నారు.

## జనహిత ఆధ్వర్యంలో అన్నదానం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలోని గ్రామీణ బస్టాండ్ ఆవరణలో శనివారం జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో పేదలకు 327వ సారి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గుల్లపల్లి స్వప్న ఐదవ వర్ధంతి సందర్భంగా ఆమె కు టుంబ సభ్యులు నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవాసమితి అధ్యక్షులు ఆడెపు సతీష్, కార్యనిర్వాహక అధ్యక్షులు కె .విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు కట్టకిషన్, సాయి కృష్ణ, అన్నదాత కుటుంబీకులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి

**బెల్లంపల్లి, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలో శనివారం మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు రామగిరి మహేష్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామగిరి మహేష్ మాట్లాడుతూ.. దళిత హక్కుల సాధనకై పోరాటం చేసి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సాధించిన జగ్జీవన్ రామ్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎల్లయ్య, మచ్చ రాజేష్, శివ, రాచకొండ నరేష్, పుల్లూరి రాము, కాంపల్లి శంకర్, గుడిసెల



రాజు, చిన్న రాజం రత్నం ఐలయ్య మిట్టపల్లి మల్లేష్, మంతెన కొమురయ్య, బొంకూరి రామచంద్ర, ఆయిళ్ల రామకృష్ణ, రాజేష్, అడ్డూరి వెంకన్న, శంకర్, రామగిరి వెంకటి, తంబి బుజ్జక్క తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబూ జగ్జీవన్ రాం జయంతి



**బెజ్జూర్, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండల కేంద్రంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమ్మరి తిరుపతి మాట్లాడుతూ బాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు, అణగారిన వర్గాల ఆశాదీపం, విశిష్ట పార్లమెంటేరియన్, నిజ మైన ప్రజాస్వామ్యవాది, విశిష్ట కేంద్ర మంత్రి, సమర్థ పరిపాలనాదక్షుడు, అసా ధారణ ప్రతిభావంతుడైన వక్త. బాబూ జగ్జీవన్ రావ్ అన్నారు. ఆయన తండ్రి శోబీ రామ్, తల్లి వసంతి దేవి. బీహార్‌లోని షాహాబాద్ ఇప్పుడు భోజ్‌పూర్, జిల్లాలోని చంద్వా అనే చిన్న గ్రామంలో జన్మించడం జరిగింద న్నారు. మాజీ మండల అధ్యక్షులు ఉమ్మెర బాలకృష్ణ ,ఎస్టి మోర్చా అధ్యక్షులు మేస్త్రం రాజారాం, మాజీ సర్పంచ్ గూడా రాకేష్, మాజీ ఎంపిటిసి ఎలాది నారాయణ, బెనికి శ్యాంసుందర్, చిప్పకూర్తి వెంకటి, డోకే మహేష్ ,లింగం పద్మాకర్ ,పురుషోత్తం, సామల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

**ఖానాపూర్, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**
ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కగార్ ఆపరేషన్ను వెంటనే నిలిపివేయాలని, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ డిమాండ్ చేశారు. శనివారం ఖానాపూర్ విశ్రాంతి భవనంలో ఆ సంఘం, ఏప్రిల్ 8న హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ధర్నా కార్యక్రమం గోడ ప్రతులను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్కౌంటర్ల పేరిట చత్తీస్గఢ్ రాష్ట్రంలో హత్యకాండ చేస్తుందని, దీనిలో అత్యధికంగా ఆదివాసి జాతి నష్టపోతుందని, స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం కగార్ ఆపరేషన్ చేపట్టి అమాయక ప్రజలను హతమార్చడం సిగ్గుచేటని, దీనిని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, ఆలోచన పరులు, తీవ్రంగా వ్యతిరేకించాలని అన్నారు. అడవి సంపదను అదానికి అప్పగించడానికి ఈ ఆపరేషన్ చేపట్టారని ఆరోపించారు. కార్యక్రమంలో ఆ సంఘం డివిజన్ నాయకులు లింగన్న, స్వామి, గూట్ల ప్రసాద్, రేగుల గంగన్న, రాములు, తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ నాయకులు
# అక్రమ కేసులకు భయపడరు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**



బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు నిర్బంధాలకు, అక్రమ కేసులకు భయపడరని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య శనివారం స్పష్టం చేశారు. తాను నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తానని చెప్పారు. బెల్లంపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనేటి సత్యనారాయణపై సోషల్ మీడియాలో భూకబ్జాపై పోస్ట్ పెట్టారని ఆరోపణపై తాళ్ల గురజాల పోలీస్ స్టేషన్‌లో అక్రమ కేసు నమోదు చేయడం బాధాకరమన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్య కర్తలు, నాయకులు అక్రమాలపై, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతారని, కేసులకు వెనుకడుగు వేయరన్నారు.

# కళాకారుల అభివృద్ధికి కృషి చేస్తాం

**టీవీ ఫెడరేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు నాగబాల సురేష్ కుమార్**

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**
కళాకారుల అభివృద్ధికి కృషి చేస్తామని టీవీ ఫెడరేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు నాగబాల సురేష్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పిక్చర్ టైం థియేటర్ లో ఔత్సాహిక కళాకారులతో నిర్వహించిన సమావేశంలో యువ దర్శకుడు దండనాయకుల మానస్ తో కలిసి మాట్లాడుతూ.. జిల్లాలో అనేక ప్రకృతి వనరులు ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకుంటే సినిమా సీరియల్స్ షూటింగ్ కు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అయితే షూటింగ్ కోసం జిల్లాకు వచ్చే కళాకారులకు మౌలిక వసతులు కల్పించాల్సి ఉంటుందన్నారు. వాటి అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. 30 సంవత్సరాల నుండి సినిమా రంగంలో ఉన్నానని ఇప్పటివరకు 27 సీరియల్స్ 927 డాక్యుమెంటరీలు నిర్మించినట్లు తెలిపారు. వివిధ రకాల సీరియల్స్ కు నంది అవార్డులు కూడా సొంతం చేసుకున్నానని వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి 110 మందిని బుల్లితెరకు పరిచయం చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మందికి అవకాశాలు కల్పించేలా ఏర్పాటు చేస్తున్నట్లు, దీనితో ఉపాధి పెరిగే అవకాశం కూడా ఉంటుందన్నారు. అయితే సినిమా అనేది



వృత్తిగా స్వీకరించినప్పుడు ఉపాధి సాధ్యమవుతుందని తెలిపారు. షూటింగ్ కోసం జిల్లాకు వచ్చే కళాకారులకు మౌలిక వసతులు అవసరం ఉంటుందని దీనికోసం జిల్లాలో ప్రత్యేక స్టూడియో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వెనుకబడిన జిల్లాలో స్టూడియో ఏర్పాటు చేయడం అంటే చాలా సవాళ్లతో కూడుకొని ఉంటుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి సినిమా పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం



## ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**

స్వాతంత్ర సమరయోధుడు, దళిత జన బాంధవుడు, సమత వాది, సంఘసంస్కర్త, బహుజన వర్గాల ఆశాజ్యోతి డా.బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం డా. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, ఆర్డిఓ లోకేశ్వర్ రావు, జిల్లా అధికారులు, కుల సంఘాల నాయకులతో కలిసి హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ... స్వాతంత్ర సమరయోధుడు, దళితుల వికాసం కోసం నిర్విరామంగా కృషి చేసిన మహనీయుడు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శాలు అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. కేంద్ర మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా, భారత ఉప ప్రధానిగా వివిధ పదవులలో దేశ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. హరిత విప్లవం తీసుకురావడంలో ముందు వరుసలో ఉన్నారని, ఆనాడు బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి ఫలితంగా నేడు మూఢనమ్మకాల వంటి అంశాలపై ప్రజలకు అవగాహన ఉందని తెలిపారు. ప్రజా సంక్షేమంలో ఆదర్శాలను ఆచరణలో చూపి పూర్తిగా నిలిచిన మహనీయుల చరిత్ర భావితరాలకు అందించాలని, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. మహనీయుల ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం

## బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**

అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ పథకాన్ని అందించడం జరుగుతుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పేర్కొన్నారు.తాండూర్ మండలంలోని గోపాల్ నగర్ గ్రామపంచాయతీలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న తెలంగాణ ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల పునాది భూమి పూజకార్యక్రమంలో పాల్గొని ఆయన ఇంటినిర్మాణానికి ముగ్గు పోసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు ఇండ్లు సాకారం అవుతుయని,డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన మంత్రివర్గంలో తాను కార్మికశాఖ మంత్రిగాఉండి సంబంధిత పలు ప్రాంతాలప్రజలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత పేర్కోన్నారు. ప్రజలకు ఇచ్చినమాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది అని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకువెళుతుందని, లబ్ధిదారులకు మంజూరైన ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషదాయకంగా ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించే బాధ్యత నేనే తీసుకుంటానని,అర్హులైన లబ్ధిదారులకు, ఇండ్లు కేటాయించడం జరిగిందన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో,నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం,అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా, డిసిసి ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యుడు సాలిగాం బానయ్య, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు,అధికారులు,లబ్ధిదారులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం

**మందమర్రి, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**

ఏరియాలోని కాసిపేట్-2 గనిలో రక్షణ ఓవర్ మెన్ గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సెగ్గం శ్రీనివాస్ ని ఘనంగా సన్మానించారు. శనివారం గనిపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిబిజికేఎస్, ఎస్సీ ఎస్టీ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... అధికారులకు బదిలీలు సహజమని, గనిలో అందరితో కలివిడిగా ఉండే అధికారి బదిలీపై వెళ్లడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికేఎస్ నాయకులు ప్రతాప్ సారంగపాణి, వెంకటేష్, సింగతి కృష్ణ, యాదగిరి, సత్య ప్రసాద్, రాజ్ కుమార్, తిరుపతి, అర్జున్, వెంకటేష్ పసిక, రమేష్, కుమార్, శ్రీను, మహేష్, విశాల్, రమేష్, ఎస్సీ ఎస్టీ నాయకులు నవీన్, నాయిని శ్రీనివాస్, కనకం రమేష్, రవిలు పాల్గొన్నారు.



### గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా

# పేదలకు ఉచిత బియ్యం పంపిణీ

## బిజెపి మండల నాయకులు సంజీవరావు

**మందమర్రి, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**

దేశ వ్యాప్తంగా రేషన్ కార్డులు కలిగిన నిరుపేదలందరికీ ఉచితంగా బియ్యం అందించేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం గత కరోనా కాలంలో గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకాన్ని ప్రారంభించి ప్రతి ఒక్కరికి ఐదు కిలోల ఉచిత బియ్యం అందిస్తుందని బిజెపి నాయకులు దేవరనేని సంజీవరావు స్పష్టం చేశారు. మండలంలోని చిర్రకుంట గ్రామంలోని రేషన్ షాపు వద్ద శనివారం నరేంద్ర మోడీ ఫోటోతో కూడిన గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ఉచిత బియ్యం పథకం బోర్డును ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచాన్ని వణికించిన కరోనా కష్టకాలంలో భారతదేశ ప్రజలకు గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ప్రారంభించి నిరుపేదలకు రేషన్ బియ్యం కొనుగోలు బారం కాకూడదని బావించి నిరుపేదలకు దేశ వ్యాప్తంగా ఉచిత బియ్యం అందించిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. ఉచిత బియ్యంను దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతి పేదవారికి మరో 5 సంవత్సరాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గిర్నాటి జనార్ధన్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ కర్రే రాజయ్య, మాజీ వార్డ్ సభ్యులు దుర్గం మల్లేష్, నాయకులు కొమురోజు రాము, కడియాల ఉదయ్, సిద్ధం శ్రీను, నామసాని చంద్రశేఖర్, శ్రీకాంత్, సత్యం, గ్రామస్థులు పాల్గొన్నారు.




# డబుల్ బెడ్ రూమ్ కాలనీలో పిచ్చి మొక్కల తొలగింపు



**మందమర్రి, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని పాలచెట్టు సమీపంలో నూతనంగా నిర్వహించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను, చెత్తాచెదారని తొలగించారు. పట్టణంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఉందను ఇటీవల పంపిణీ చేయగా లబ్ధిదారులు చెత్తాచెదారం పిచ్చి మొక్కల నిండిపోయాయని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఇవాళ ఇటీవల పట్టిన పర్యటనకు వచ్చిన చెన్నూరు ఎమ్మెల్యే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించడం లబ్ధిదారులు తమ సౌకర్యాలను ఎమ్మెల్యేకు ఏకరువు పెట్టారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే చెత్తా చెదారం తొలగించాలని విద్యుత్తు తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దీనిలో భాగంగా పట్టణానికి చెందిన నాల్గవ వార్డుకు కాంగ్రెస్ జిల్లా నాయకులు పుల్లూరి లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహంత్ అర్జున్ కుమార్ ల ఆధ్వర్యంలో చెత్త చెదారం తొలగింపు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. త్వరలోనే ఇండ్లలో మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు అనుగుణంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి సురేందర్లు పాల్గొన్నారు.



## ఉచిత కంటి శాస్త్ర చికిత్సలు

**మంచిర్యాల, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**

గీతా ధ్యానమండలి ప్రాంగణంలో మంచిర్యాల లయన్స్ క్లబ్, లయన్స్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ సంయుక్తంగా ఉచిత కంటి శాస్త్ర చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 75 మంది కంటి శాస్త్ర చికిత్సకు ఎంపిక కాగా మొదట విడతగా 54 మందిని లైన్స్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో నిర్వహిస్తున్న రేకుర్తి ఐ హాస్పిటల్ లో ఉచితంగా కంటి శాస్త్ర చికిత్సలు నిర్వహించి డిశ్చార్జ్ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మంచిర్యాల అధ్యక్షులు బాలమోహన్, గోల్డెన్ జూబ్లీ అధ్యక్షులు డాక్టర్ రాకేష్ రెడ్డి, ప్రోగ్రాం చైర్ పర్సన్ వి మధుసూదన్ రెడ్డి, విజన్ సెక్రెటరీ డాక్టర్ కే సుగుణాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు గీత ఆ ధ్యాయన మండలి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ల్యాప్‌టాప్ అందజేత

**మంచిర్యాల, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**

ఫిబ్రవరి 3న నిర్వహించిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ పరీక్షలో శ్రీ చైతన్య మంచిర్యాల బ్రాంచ్ విద్యార్థులు రాణించి ల్యాప్‌టాప్‌ను కైవసం చేసుకున్నారు. 7వ తరగతి విద్యార్థి సంశ్రేయ పరీక్షలో అత్యుత్తమంగా రాణించి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా ల్యాప్‌టాప్ అందుకున్నారు. విద్యార్థిని శ్రీ చైతన్య స్కూల్స్ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ విద్య, రాష్ట్ర సమన్వయకర్త జయరాజ్ విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు, ప్రిన్సిపాల్ అయూబ్, డీన్ నాగేశ్వర్ రావు, ఐపిఎల్ ఇంచార్జ్ సుబ్బారెడ్డి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# దాబాలలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - ప్రతి దాబాలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి
- దాబాలలో మద్యం గంజాయి, సేవించడం అమ్మడం నిషేధం - ఉల్లంఘించిన నిర్వాహకులపై కేసులు తప్పవు

**గుడిహత్నూర్, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**

జిల్లా వ్యాప్తంగా జాతీయ రహదారిపై, అంతర్రాష్ట్ర రహదారిపై ఉన్న దాబాల నిర్వాహకులు మరియు ఓనర్లతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గుడిహత్నూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గల దాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకూడదని కఠినంగా తెలియజేశారు. అనగా ముఖ్యంగా ధాబాలలో మద్యం సేవించడం మద్యం అమ్మకం దాంజాయి మాదకద్రవ్యాలు లాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారిపై కేసులు నమోదు చేస్తూ, ధాబాలను తాత్కాలికంగా సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. దాబాలలో మద్యం సేవించడం వల్ల వాహన ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం పెరుగుతుందని ప్రమాదాల నివారణకు ఇలాంటి చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ముఖ్యంగా ప్రతి ఒక్క దాబాలను కూడిన మంచి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కెమెరాలలో ధాబాలలో వస్తున్న వారు వెళ్తున్నవారు ధాబా పరిసర ప్రాంతాలు హైవే లాంటి ప్రదేశాలు పూర్తిగా నిక్షిప్తమయ్యే విధంగా చూసుకోవాలన్నారు. ధాబాకు వచ్చే ప్రతి వాహనం దాబా యొక్క పార్కింగ్ స్థలాలలో మాత్రమే వేచి ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డుపై దాబాలకు వచ్చే వాహనాలు పార్కింగ్ చేయరాదని తెలియజేశారు. ధాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు నేరస్తులు పాల్పడే విషయాలను మాట్లాడిన, ఆయుధాలు కనిపించిన, గంజాయి మాదకద్రవ్యాలు వంటి వాటి సమాచారం ఉన్న పోలీసు లకు సమాచారం అందించాలని వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. దాబాలలో పనిచేసే ప్రతి ఒక్క వ్యక్తి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఉండాలని వారి వేలిముద్రలను సంబంధిత పోలీస్ స్టేషన్లో నమోదు చేయాలని సూచించారు. నిజాయితీతో పనిచేసి సక్రమమార్గంలో సంపాదించుకోవాలని జిల్లా ఎస్పీ దాబా నిర్వాకులకు సూచించారు. దాబాలలో పనిచేసే వ్యక్తులపై ఎలాంటి మునుపటి కేసులు నమోదు అయి ఉంటే వారిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ జాగ్రత్తలు వహించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూరు ఏఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, డిసిఆర్బి డీఎస్పీ సిహెచ్ నాగేందర్, సిఐలు డి సాయినాథ్,కే ఫణి ధర్, వెంకటేశ్వర రావు, భీమేష్, ఎస్ఐలు మహేందర్, శ్రీకాంత్, సిబ్బంది తదితరులు థాబా నిర్వాహకులు ఓనర్లు పాల్గొన్నారు.





## రాజ్యాంగ రక్షణకు పాటుపడాలి

**ముథోల్, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**

రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. నిర్మల్ మండలం వెంగ్వపేటలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి బాపూజీ చిత్రపటానికి, అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. రాజ్యాంగాన్ని రక్షించుకుందామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కరపత్రాలను పంపిణీ చేసి రాజ్యాంగ పీఠిక ప్రదర్శన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా అభివర్ణించారు. రాజ్యాంగాన్ని విలువలను కాపాడాలని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తిని, మహాత్మా గాంధీ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్తూ భవిష్యత్ తరాలకు మార్గదర్శనం చేస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ యాత్రను విజయవంతం చేద్దామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు బలహీనవర్గాల సంక్షేమం అభివృద్ధి కొనసాగుతుందన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

**చెన్నూర్, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**

ఇందిరమ్మ గృహాలకు నియోజక వర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించిన బొప్పారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు చెన్నూర్ శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదవారికి ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇల్లు లేని వారికి ఇల్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. తర్వాత కోటపల్లి మండల కేంద్రంలో పలు సీసీ రోడ్లకు శంకుస్థాపన, మల్లంపెట్, నక్కలపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం చెన్నూరు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెన్నూరు నియోజకవర్గంలోని ఆయా మండల అధ్యక్షులతో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మీటింగులో పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ తెలియజేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టాలని పలు సూచనలు చేశారు.

# అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యం పంపిణీ



## ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**చెన్నూర్, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెన్నూర్ శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం జిల్లాలోని చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామంలో గల 21 నంబర్ల గల చౌక ధరల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహసిల్దార్ మల్లికార్జున్ లతో కలిసి సందర్శించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదవారి కడుపు నిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రభుత్వం రైతుల నుండి సన్న బియ్యం కొనుగోలు చేసి కనీస మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అదనంగా అందించిందని, రేషన్ కార్డుదారులకు పంపిణీ చేసేందుకు సరిపడా సన్న బియ్యం అందుబాటులో ఉంచామన్నారు.

**రేషన్ లబ్ధిదారుడి ఇంట్లో మధ్యాహ్న భోజనం...**

అనంతరం రేషన్ కార్డు రేషన్ లబ్ధిదారుడు మేడ తిరుపతిరెడ్డి ఇంట్లో చెన్నూరు నియోజకవర్గం శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహసిల్దార్ మల్లికార్జున్ లబ్ధిదారులతో కలిసి ప్రభుత్వం ఉచితంగా అందించిన సన్నబియ్యంతో తయారు చేసిన భోజనం చేశారు. లబ్ధిదారుడు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, తహసిల్దారులు తన ఇంట్లో భోజనం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌక ధరల దుకాణాల నిర్వాహకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సమానత్వం కోసం పోరాడిన నేత బాబు జగ్జీవన్‌రాం

**నేరిడిగొండ, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**

డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా నేరడిగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం, కుల రహిత సమాజం కోసం తన జీవితాంతం కృషి చేసిన బడుగు బలహీన వర్గాల నేత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్



శివారెడ్డి, మాజీ జడ్పీటీసీ జహీర్,మాజీ ఎంపీపీలు రాథోడ్ సజన్, మాజీ వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

**మంచిర్యాల, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**

మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని హాజీపూర్ ఎస్సై స్వరూప్ రాజ్ అన్నారు. శనివారం సాయంత్రం సిబ్బందితో కలిసి ఎల్లంపల్లి ప్రాజెక్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు.



## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

**ముథోల్, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ఓలా గ్రామంలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను ముథోల్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదానికి గల కారణాలను కుటుంబ సభ్యుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.



## పేకాటరాయుళ్ల అరెస్టు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని అశోక్ నగర్‌లో ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న 9 మందిని పోలీసులు పట్టుకున్నారు. బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్హెచ్ఓ ఎన్ దేవయ్య తెలిపిన వివరాల ప్రకారం.. అశోక్ నగర్లో శనివారం ముక్కెర వెంకటేష్ ఇంటి వద్ద పేకాట అడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎన్ దేవయ్య తన పోలీస్ సిబ్బందితో అక్కడకి వెళ్ళి ఇంటి పై దాడి చేశారు. పేకాట ఆడుతున్న బెల్లంపల్లికి చెందిన ముక్కెర వెంకటేష్, జంగం క్రాంతి కుమార్, గొడుగు రమేష్, తొగరి సురేష్, యాదగిరి మహేష్, బాకం సుమన్, గజ్జల స్వామి, ఎరుకల శ్రీనివాస్, సుండురీ మల్లాద్రి లను పట్టుకున్నారు. వారి నుండి (52) పేకా ముక్కలు, నగదు రూ. లు.12550/-, మొబైల్ ఫోన్ లు -7, బైక్- 5 స్వాదినం చేసుకున్నారు. నిందితులపైన చట్ట పరమైన చర్యలు తీసుకొవడానికి పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్ఓ దేవయ్య తెలిపారు.

## బంజారా కాశీకి సంత్ సేవలాల్ భక్తులు

**చింతలమానేపల్లి, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**

మండలంలోని లంబడిహెట్టి గ్రామానికి చెందిన సంత్ సేవలాల్ దీక్ష స్వాములు, భక్తులు శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. లంబడిహెట్టి నుంచి బాబాపూర్ మీదుగా రవీంద్రనగర్ వరకు ర్యాలీ చేపట్టారు. సుమారు 130 మంది సేవలాల్ భక్తులు మహారాష్ట్రలోని వాసిం జిల్లా బంజారా కాశీ పౌరదేవికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా సేవలాల్ దీక్ష స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆదివారం దీక్ష మాల విరమణ చేయనున్నట్టు తెలిపారు. బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవలాల్ దీక్షలు ప్రతి ఏటా గ్రామంలో 50 మందికి పైగా మాలలు వేసుకుంటున్నట్లు చెప్పారు. రవీంద్రనగర్‌లో భక్తులకు మాజీ జడ్పీటీసీ దుబ్బుల శ్రీదేవి వెంకయ్య ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.



## మహనీయులు ఇచ్చిన స్ఫూర్తితో
# రాజ్యాంగ రక్షణకై పోరాడుదాం

- ఖానాపూర్,కడెం మండలాల్లో జైబాపు...జైభీం... జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టిన ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**
రాజ్యాంగాన్ని ఖూనీ చేయడానికి బిజెపి, ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోందని, రాజ్యాంగంను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఖానాపూర్ నియోజవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.శనివారం ఖానాపూర్ మండలంలోని సత్తెనపల్లి,అడవి సారంగాపూర్, తర్లపాడు, పాత తర్లపాడు అదే విధంగా కడెం మండలంలోని ఉడుంపూర్, కల్లెడ, నవాబ్ పేట,పాండ్వాపూర్, గ్రామంలో జైబాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ నిర్వహించారు.గ్రామాల్లో రాజ్యాంగంపై ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే





మాట్లాడుతూ. అనాడు దేశంలో అలముకున్న చీకట్లను తొలగించడానికి మహాత్మా గాంధీ అహింసాయుత మార్గంలో ఉద్యమాన్ని చేపట్టి దేశాన్ని విముక్తి చేశారని, డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి కోట్ల మంది తలరాతలు మార్చారని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశాన్ని సర్వనాశనం చేస్తూ...రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు పూనుకుందనీ, రాజ్యాంగ రక్షణకై కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు,ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ పోరాడుతున్నారని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగ రక్షణ కొరకు ఈ పోరాటంలో భాగస్వాములు కావాలన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పేదల,శ్రామికుల,విద్యార్థుల, తాడిత పీడిత ప్రజల హక్కులకై పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# ఎస్సీ వర్గీకరణపై చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని ప్రజా ప్రభుత్వం తీసుకుంది

మాజీ ఉప ప్రధాని బాబు జగ్జివన్ రాం జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్





**ఉట్నూర్, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**
దేశంలో ఎక్కడ లేని విధంగా మొట్ట మొదటి సారిగా ఎస్సీ వర్గీకరణ పై చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని ప్రజా ప్రభుత్వం తీసుకుందని, అన్ని వర్గాలకు సమన్యాయం చేకూర్చేందుకు ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలో భారత ఉపరాష్ట్రపతి బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు.ఎస్సీ 59 ఉపకులాలకు సమన్యాయం చేకూర్చేందుకు వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపి దేశంలోనే ప్రథమంగా నిలిచామని తెలిపారు.డా.బాబాసాహెబ్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ అడుగు జాడల్లో నడచి వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు,ఎమ్మార్పీఎస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## రేషన్ బియ్యంతో భోజనం చేసిన కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**
జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఓ దళితుడి ఇంటికి అతిథిగా వెళ్లి ప్రభుత్వం రాయితీపై సరఫరా చేస్తున్న సన్న బియ్యంతో వండిన భోజనాన్ని అదనపు కలెక్టర్లు దీపక్ తివారి డేవిడ్ ఆర్డిఓ లోకేశ్వర్ రావు తో కలిసి భోజనం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్ఆర్ కాలనీకి చెందిన శంకర్ అనే దళిత కుటుంబాన్ని ఇంటికి వెళ్లి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బియ్యం పక్కదారి పట్టకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ పండుగ వాతావరణంలో కొనసాగుతుందన్నారు.

## జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**ఉట్నూర్, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**
సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలకు సక్రమంగా అందినప్పుడే మహనీయుల కలలు సాకారమవుతాయని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని ఖుష్బూ గుప్తా అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఐటీడీఏ కార్యాలయం ప్రాంగణంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



## క్రీడాకారులకు సింగరేణిలో మంచి గుర్తింపు

**రెబ్బెన, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**
క్రీడాకారులకు సింగరేణిలో మంచి గుర్తింపు ఉంటుందని బెల్లంపల్లి ఏరియా జీఎం విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. శనివారం గోలేటి టౌన్ షిప్‌లో శ్రీ భీమన్న స్టేడియంలో ముగిసిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ తరుపున క్రీడా కారులు పోటీల్లో రాణించి సింగరేణికి జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకొచ్చిన వేణుగోపాల్ స్మారకార్థం ఈ పోటీలు నిర్వహించటం గొప్ప విషయమన్నారు. క్రీడలతో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన



హైదరాబాద్ జట్టుకు రూ.30వేలు, రన్నర్‌గా నిలిచిన బెల్లంపల్లి జట్టుకు రూ.20వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, డీజీఎంఐఈడీ ఉజ్వల్ కుమార్ బెహర, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్, డి ప్రశాంత్, ఆర్జీ-2 ఏరియా స్పోర్ట్స్ సూపర్ వైజర్ నరేందర్‌రెడ్డి, బెల్లంపల్లి రీజీయన్స్ స్పోర్ట్స్ సూపర్‌వైజర్ ఆశోక్, కోఆర్డినేటర్ కిరణ్ పాల్గొన్నారు.

## రాములవారి పెండ్లికి పచ్చని పోరక శోభయాత్ర

**ఉట్నూర్, ఏప్రిల్ 5 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్‌లోని రామాలయంలో జరిగే రాముల వారి కళ్యాణనికి పచ్చని పోరకతో పందిరి వేసేందుకు శనివారం పచ్చని పొరక బండ్ల శోభయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పాత రవీందర్,ఠాకూర్ గోపాల్ సింగ్ సాయిని పోచన్న,సాడిగే రాజగోపాల్, కొండేరి రమేష్‌టేకం హరిప్రసాద్ మేడి శ్రీనాథ్ శ్యాంసుందర్,చింతల భీమన్న చారి అంజన్న సంజీవరెడ్డి సంతోష్ దుబే శివకుమార్ పాల్గొన్నారు.